సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
శుక్రవారం, ఆగస్టు 16, 2024
డిజిటల్

WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342




## ప్రతి హామీ నెరవేరుస్తాం

2 లో..

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్, జిల్లా కోర్టు జడ్జి, ఎస్పీ
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత






కార్యాలయం లోపల పెట్టిన బోర్డును

## 'అడ్రస్ లేని' విదేశాంగ శాఖ
# కార్యాలయం
### అయోమయంలో వలసదారులు

- హైదరాబాద్ లో నేమ్ బోర్డులు కూడా లేని విదేశాంగ శాఖ పీఓఈ ఆఫీస్, ప్రవాసీ కేంద్రం!
- బయట ఉండాల్సిన బోర్డును ఆఫీసు లోపల పెట్టిన వైనం
- గల్ఫ్ బాధితులను గేటు వద్దనే అడ్డుకుంటున్న భద్రతా సిబ్బంది


Gmail — Bheem Reddy Mandha <mbreddy.hyd@gmail.com>

**Please put an OFFICE SIGN BOARD for POE & KPSK Office, Hyderabad at the main entrance, near to the rear gate of RPO, Hyderabad**

**MB Reddy** <mbreddy.hyd@gmail.com> — Wed, Aug 14, 2024 at 6:49 PM
To: "(MEA)" <pge@mea.gov.in>
Cc: EAM <eam@mea.gov.in>, poehyd@mea.gov.in, "Dr." <jsgulf@mea.gov.in>, diream <diream@mea.gov.in>, hod.states@mea.gov.in, dsstates@mea.gov.in, helpline@mea.gov.in, "rpo.hyderabad" <rpo.hyderabad@mea.gov.in>, cmo@telangana.gov.in, cs@telangana.gov.in, so_nri <so_nri@telangana.gov.in>

Date: 14.08.2024

To
**Shri. Surinder Bhagat Ji**
The Protector General of Emigrants (PGE)
and Joint Secretary (Overseas Employment)
Ministry of External Affairs, Sushma Swaraj Bhawan
Dr Jose P Rizal Marg, NEW DELHI - 110 021
Tel: +91 11 2415 6508 E-mail: pge@mea.gov.in

**Subject: Please put an OFFICE SIGN BOARD for POE & KPSK Office, Hyderabad at the main entrance, near to the rear gate of RPO, Hyderabad.**

Respected Sir

Protector of Emigrants (POE) and Kshetriya Pravasi Sahayata Kendra (KPSK) are together located in the premises of the Regional Passport Office (RPO), Secunderabad, Hyderabad.

Prospective emigrants and family members of the Gulf migrants are unable to locate the POE & KPSK Office due to non display of the office sign board. POE & KPSK Office should be easily accessible and walk-in as this is a public office. It is difficult to visit the office due to security restrictions at the RPO gate.

Thanking you
Yours Sincerely

**Bheem Reddy Mandha,** President
EMIGRANTS WELFARE FORUM - EWF
(Regn.No.687/2013) (Member of Migrant Forum in Asia - MFA)
Peerzadiguda, HYDERABAD - 500 098, Telangana State, India
Mobile: +91 98494 22622 mbreddy.hyd@gmail.com

We are committed for "Protection of the rights of all migrant workers and members of their families"

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ప్రొటెక్టర్ అఫ్ ఎమిగ్రంట్స్ - పీఓఈ (వలసదారుల పరిరక్షకులు), క్షేత్రీయ ప్రవాసి సహాయత కేంద్రం - కేపీఎస్కె అనే రెండు వ్యవస్థల కార్యాలయాలను కలిపి సికిందరాబాద్ పాస్ పోర్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ లోని రెండో అంతస్తులో నిర్వహిస్తున్నారు. విదేశాంగ శాఖ కార్యాలయాల చిరునామాను, వివరాలను సూచించే నేమ్ బోర్డులు లేకపోవడం వలన గల్ఫ్ వలసదారులు, వారి కుటుంబ సభ్యులు అయోమయానికి గురవుతున్నారు. కొత్తగా గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లాలనుకునే వారితో పాటు ఇప్పటికే గల్ఫ్ తదితర దేశాలలో ఉన్న వలస కార్మికుల కుటుంబ సభ్యులు సలహాలు, సూచనలు పొందడం కోసం, సమస్యలను విన్నవించడం కోసం పిఓఇ ఆఫీస్ ను, ప్రవాసీ సహాయతా కేంద్రాన్ని స్వయంగా సందర్శించడానికి అడ్డంకులు ఎదురవుతున్నాయి. సికిందరాబాద్ పాస్ పోర్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ వెనుక గేటు వద్ద భద్రతాపరమైన ఆంక్షలు ఉండడంతో ఈ కార్యాలయాలకు వెళ్లడం కష్టంగా ఉంది. సులభంగా కార్యాలయంలోకి ప్రవేశం (వాక్-ఇన్) ఉండేలా, ప్రజలకు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని గల్ఫ్ వలస వ్యవహారాల విశ్లేషకులు, టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి విదేశాంగ శాఖ ఉన్నతాధికారులకు ఈమెయిల్ ద్వారా, 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా విజ్ఞప్తి చేశారు.

- తెలంగాణ ప్రభ, (హైదరాబాద్)









# ప్రతి హామీ నెరవేరుస్తాం..

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన విప్ శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్, జిల్ల కోర్టు జడ్జి, ఎస్పీ
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పోలీసులు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ జిల్లాలోని లీడ్ బ్యాంక్, వివిధ బ్యాంకుల ద్వారా 528 మహిళ సంఘాలకు చెందిన 5626 మందికి రూ 91 కోట్ల రుణాలు, 84 సంఘాలకు చెందిన 423 మంది మహిళలకు స్త్రీ నిధి ద్వారా రూ. 5.22 కోట్లు, మెప్మా ఆద్వర్యంలో 80 మహిళా సంఘాలకు రూ. 10 కోట్ల రుణాలు మంజూరు లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చెక్కులు పంపిణీ చేశారు. వివిధ శాఖల ద్వారా ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను విప్, కలెక్టర్ అందజేశారు. కారుణ్య నియామకాల కింద కర్నె దేవేంద్ర, కంకణాల దేవ లత, అనీల్ కుమార్ కు నియామక పత్రాలు పంపిణీ చేశారు.

### మెరుగైన పాలన మా లక్ష్యం

ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. ప్రజలకు మెరుగైన పాలన అందిస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాట్లు తెలిపారు.. ప్రజాప్రభుత్వం జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వ్యవసాయ రంగంకు ప్రాధాన్యత నిస్తు రైతులకు రుణమాఫీ,రైతు భరోసా, రైతు భీమా అమలు చేస్తున్నట్లు తెలిపారు.త్వరలో సన్నారకం పంటలకు బొనస్ ఇస్తామన్నారు. హామీ మేరకు రైతులకు రెండు లక్షల పంట రుణాన్ని మాఫీ చేశామన్నారు.రైతులకు రైతు భరోసా తో ఎకరానికి 15 వేలు,వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర మంత్రులు, జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజావాణిలో కలెక్టర్, ఆయా శాఖల అధికారులు ప్రజల విన్నపాలు తెలుసుకుని ప్రజల పరిష్కరిస్తునట్లుతెలిపారు. అభయహస్తం హామీలను అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే ఒక్కొక్కటిగా అమలు చేయడం ప్రారంభించిఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మహాలక్ష్మి, గృహ జ్యోతి పథకాలతో పాటు రూ.500 లకే సిలిండర్లు అందిస్తున్నామన్నారు.

### రాజన్న ఆలయ అభివృద్ధికి అధిక నిధులు..

రాజన్న ఆలయ అభివృద్ధికి అధిక నిధులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కోడెలకు గడ్డి, నాణ్యమయిన దానతో పాటు షెడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ఆలయ విస్తరణ పనులకు,భక్తులకు వసతి గదులనిర్మాణాలకు కోట్లాది రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేశామని వారికి ఉపాధి కల్పనలో పాటు ఇల్లు నిర్మిస్తామన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోరహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో రోడ్లు, భవనాలు, పంచాయితీ రాజ్ విభాగాల పరిధిలో ఉన్న రహదారుల నిర్మాణం, అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు కేటాయిచమన్నారు. సిరిసిల్లలోని నేతన్నలకు భరోసా కల్పించే చర్యలు తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టి నేతన్నల ను అదుకుంటుందనన్నారు.

### ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళల ఆర్థిక భరోసా

ఇందిరా మహిళా శక్తి పథకం తో మహిళల ఆర్థిక బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ,జాబ్ మేళలతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ న్నట్లు చెప్పారు. పింఛన్ల పంపిణీతో జిల్లాలో చేయూత పెన్షన్ల క్రింద వృద్ధులు, వితంతువులు, నేత, గీత, బీడీ కార్మికులు, బీడీ టెకేదార్లు, ఎయిడ్స్ వ్యాదిగ్రస్తులు, ఫైలేరియా బాధితులు మరియు ఒంటరి మహిళలకు జీవన భ్రుతి క్రింద నెలకు రూ. 2,016/– మరియు దివ్యాంగులకు నెలకు రూ.4,016/– అందిస్తుందన్నారు. త్వరలో హెచ్చింపు పించనులు అందిస్తామన్నారు.

### నాణ్యమైన వైద్య సేవలు..

ప్రజలందరికీ సకాలంలో నాణ్యమైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం యూనివర్సల్ పాలసీ రూపొందిస్తుందన్నారు.ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించుటకు కృషి చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, మౌలిక వసతుల కల్పన కు ప్రాధాన్యత ఇచ్చి మెరుగయిన విద్య అందించుటకు కృషి చేస్తున్నామన్నారు. మోడల్ పాఠశాలలు, కస్తుర్భాగాంధీ విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాల లు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

### గ్రామాల్లో పరిశుభ్రత చర్యలు

స్వచ్ఛదనం – పచ్చదనం తో జిల్లాలోని అన్ని గ్రామాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. భూ రికార్డుల ప్రక్షాళనతో గతంలో భూరికార్డుల నిర్వహణలో జరిగిన పొరపాట్లను సవరించే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు .అంగన్వాడీ పాఠశాలను ఫ్రీ స్కూల్ గా మార్చనున్నమన్నారు. ఎస్ సి బి సి, మైనారిటీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అన్ని రంగాల ప్రజల అభివృద్దే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ లో సయ్యద్ చాంద్ పాషా ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ మైనార్టీ నాయకులు సయ్యద్ షఫీ పర్వే ఖాన్ మహమ్మద్ షాబుద్దీన్ మహమ్మద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

**బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో..**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి, పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు.



# బీఆర్ఎస్ వి పచ్చి అబద్ధాలు

- సీతారామ ప్రాజెక్ట్‌పై అసత్య ప్రచారాలు
- ముగ్గురు మంత్రుల నేతృత్వంలో విస్తృత అభివృద్ధి
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- కూసుమంచిలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరణ



**తెలంగాణ ప్రభ (కూసుమంచి) :** ఎన్నికలకు ముందు ఇచ్చిన హమీలన్నింటినీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, ఆరు గ్యారెంటీలను ఆచరణలో పెట్టామని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీని ముఖ్యమంత్రి వైరాలో ప్రారంభిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రుణమాఫీని అసలు పట్టించుకోనే లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ ఏడు నెలల కాలంలోనే ఎంతో చేసిందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యమని తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ 80 శాతం వారే పూర్తి చేసినట్లుగా చెబుతున్నారని, అవన్నీ పచ్చి అబద్ధాలని ఎంపీ రఘురాం రెడ్డి విమర్శించారు. రూ.19వేల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ పాలనలో చేపడితే వారు ఖర్చుపెట్టింది కేవలం రూ.7వేల కోట్లేనని, ఆ తర్వాత నిధులను కేటాయించి పనులు పూర్తిచేయిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. బీఆర్ ఎస్ పాలనలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉంటుందో, కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కాంగ్రెస్ పై నమ్మకంతో ప్రజలు పట్టం కట్టారని, బీఆర్ఎస్ వారు కాస్త ఓపిక పట్టి తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూడాలని సూచించారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రివర్యులు ఉభయ జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, శ్రీనివాస్ నాయక్, కొప్పుల అశోక్, నాయకులు శ్రీనివాసరెడ్డి, హఫీజుద్దీన్, కొడాలి గోవిందరావు, జొన్నలగడ్డ రవి, కొప్పుల చంద్రశేఖర్, బజ్జూరి వెంకటరెడ్డి, వెన్నపూసల సీతారాములు, భీష్మా చారి, రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, బారి వీరభద్రం, పెంద్ర అంజయ్య, వినోద, తదితరులు పాల్గొన్నారు.





## కోటగిరి ఏఎంసీ చైర్మన్‌గా దళిత నాయకుడు నియామకం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో పోతంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గంలో నాలుగు మార్కెట్ కమిటీలు ఉండగా కోటగిరి మార్కెట్ కమిటీ పాలకవర్గ నియామక పత్రాన్ని ప్రభుత్వం జారీ చేయడం జరిగిందని మాజీ స్పీకర్ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి మండలాల ప్రజా ప్రతినిధులకు తెలియజేశారని, మాజీ జెడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల శంకర్ వెల్లడించారు. మార్కెట్ కమిటీ ఎస్సీ రిజర్వ్ కావడంతో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గాయక్వాడ్ హన్మంతు పేరును ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 12 మంది డైరెక్టర్లు, ఇద్దరు రైస్ మిల్ యజమానులు, సొసైటీ అధ్యక్షులు, ఇద్దరు స్పెషల్ ఆఫీసర్లు, నియామక చేయడం జరిగిందని తెలిలిపారు. వారికి కోటగిరి మండల మార్కెట్ కమిటీ తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాలరాజుకు, మండల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి శంకర్ పటేల్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు షాహిద్, సొసైటీ అధ్యక్షులు కూచి సిద్దు మాజీ ఎంపిటిసిలు కొట్టం మనోహర్,విరేశం, మాజీ సర్పంచులు పత్తి లక్ష్మణ్ ఎజాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ గంధపు పవన్, విట్టల్, పులికంటి సాయిలు, ఏఎంసి నూతన డైరెక్టర్లు పాల్గొన్నారు.




## పాఠశాలలో పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలంలోని జల్లా పల్లి అభాది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహేష్ బాబు యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మాలోత్ నరేష్ జై సింగ్ ఆధ్వర్యంలో 1వ తరగతి నుండి 5వ తరగతి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు బుక్కులు స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు తెలిపారు. ముందుగా అయన మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు గ్రామ ప్రజలకు 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు మంచి చదువులు చదివి తల్లిదండ్రుల లక్ష్యాన్ని నెరవేర్చాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు భాగ్యశ్రీ ఉపాధ్యాయురాలు విజయ, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీవాణి, అంగన్వాడీ టీచర్ జయ, గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ధనరాజ్ మాలోత్ బిక్యా, బలరాం, పకీర లక్ష్మణ్, జీవన్, సురేష్ ,సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ ఖాన్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శికి సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండల కేంద్రంలోని పోతంగల్ మాల మహానాడు మండల అధ్యక్షుడు రాహుల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు కార్యదర్శి నీరడి ఈశ్వర్ (న్యాయవాది)కి ఘనంగా మాల మహానాడు నాయకులు,పలు గ్రామాల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు సన్మానించారు. ఆయన చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య నియామకం చేయడం జరిగిందని సోన్ కాంబ్లే రాహుల్ తెలిపారు. ఉమ్మడి మండలంలో ఉమ్మడి మండలంలోని గ్రామాల మాల కులస్తులందరినీ ఏకతాటిపై తీసుకొస్తూ వివిధ కార్యక్రమాలను డివిజన్ స్థాయిలో చేయడంతో పాటు మహనీయుల జయంతి ఉత్సవాలను చేయడంలో ఆయన రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తిగా ఆయనకు గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేశారని ఆయన తెలిపారు. మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నీరడి ఈశ్వర్ మాట్లాడుతూ.... వర్గీకరణ వల్ల దళితుల భవిష్యత్తు అంధకారంలో నిట్టబడుతుందని ఇది ఎస్సీ ఉప కులాలు గ్రహించాలని కోరారు. ఉమ్మడి మండలాల తరపున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు పోతంగల్ మండల జనరల్ సెక్రెటరీ గైని వీరేశం పోతంగల్, మహానాడు ఉపాధ్యక్షులు విద్యాసాగర్, మాల మహానాడు సభ్యులు సుధాకర్, సునీల్, పోతంగల్ అంబేద్కర్ సంఘం సభ్యులు బాలరాజు, గంగాధర్, శివ, కొత్తపల్లి అంబేద్కర్ సంఘ మాజీ అధ్యక్షులు పుప్పల సైదయ్య, శివ శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి,బోధన్ డివిజన్ కార్యదర్శి మచ్కూరి దేవేందర్,రుద్రూర్ మండల నాయకులు శ్యామ్, ఇందుర్ సాయిలు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## కోటగిరిలో స్వాతంత్ర్య వేడుకలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని తహశీల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఎఎంసి, రైతు వేదిక, గ్రామపంచాయతీ, వివిధ పార్టీ కార్యాలయాల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత సెకండరీ పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలో, 78వ. స్వతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అధికారులు ప్రజా ప్రతినిధులకు,గ్రామ ప్రజలకు 78వ. స్వతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల అధ్యక్షులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకా ఎలాంటి నిర్ణయం

# తీసుకోలేదు

ప్రముఖ బాలీవుడ్ నటి కంగనా రనౌత్ పార్లమెంటు
ఎన్నికల్లో లోక్ సభ ఎంపీగా గెలుపొందిన సంగతి
తెలిసిందే. హిమాచల్ ప్రదేశ్ లోని మండి లోక్ సభ
నియోజకవర్గం నుంచి ఆమె బీజేపీ తరపున పోటీ చేసి
విజయం సాధించారు. మరోవైపు, ఆమె ప్రత్యక్ష రాజకీ
యాల్లోకి రావడంతో... నటనకు ఫుల్ స్టాప్ పెట్టేస్తారనే
ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఈ పుకార్లపై కంగన
తొలిసారి స్పందించారు. తాను నటిగా కొనసాగాలా?
వద్దా? అనేది సినీ ప్రేక్షకుల నిర్ణయంపై ఆధారపడి
ఉంటుందని కంగన తెలిపారు. రాజకీయాల్లోకి వస్తానని
తాను కలలో కూడా ఊహించలేదని... కానీ, ప్రజలు
తనను గెలిపించి, పార్లమెంటుకు పంపించారని చెప్పారు.
తాను ఏ పార్టీ నుంచి పోటీ చేశాననే విషయాన్ని పక్కన
పెడదామని... తాను ఎన్నికల్లో పోటీ చేయాలని మాత్రం
ప్రజలు బలంగా కోరుకున్నారని తెలిపారు. తన తాజా
చిత్రం 'ఎమర్జెన్సీ' విజయాన్ని సాధిస్తే... తాను ఇండస్ట్రీలో
కొనసాగుతానని కంగన తెలిపారు. రాజకీయాల్లో తన
అవసరం ఎక్కువగా ఉందని అనిపిస్తే... పాలిటిక్స్ లో కొన
సాగుతానని చెప్పారు. మన అవసరం ఎక్కడ ఉంటుందో,
మనకు ఎక్కడ గౌరవం ఉంటుందో... మనం అక్కడే
ఉండాలని అన్నారు. సినిమాలా? రాజకీయాలా? అనే
విషయంలో తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకో
లేదని చెప్పారు.

